# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 29 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 29-4 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

- నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు
- దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు
- ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్

**శ్రీనగర్ ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది.

-మిగతా 2 లో



## హెచ్ఆర్‌డి వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి

-సిఎస్‌గా రామకృష్ణారావు నియామకం
-సీఎం రేవంత్‌ను కలిసిన కొత్త సిఎస్

**హైదరాబాద్, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై

-మిగతా 2 లో



## ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు

పైసా ఖర్చు లేకుండా రైతులకు సాయం
భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి

**భద్రాచలం ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆనాటి ధరణితో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూ భారతితో పరిష్కారం దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం - 2025లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన భూ భారతి

-మిగతా 2 లో

## కేసీఆర్ ప్రసంగంలో పసలేదు



### నేను సీఎం అయిన రెండో రోజే కేసీఆర్ గుండె పగిలింది

- అక్కసు వెళ్లగక్కేలా కేసీఆర్ ఎల్కతుర్తి ప్రసంగం
- బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- ఎమ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత
- నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి
- జానారెడ్డి నివాసంలో సీఎం రేవంత్ చర్చలు

**హైదరాబాద్, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో

-మిగతా 2 లో



## ప్రజలను మభ్య పెట్టే యత్నంలో కేసీఆర్

తెలంగాణకు ఏం చేశారో చెప్పలేని స్థితి
బీఆర్ఎస్ మరింత పతనం
ఖాయమన్న బండి

**హైదరాబాద్, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బిఆర్ఎస్ వజ్రోత్సవ సభవల్ల దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని, గెలుస్తామని ప్రకటించడం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడం తప్ప మరోటి లేదన్నారు.

-మిగతా 2 లో

## గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టులో సవాల్ చేసిన టీజీపీఎస్సీ..

- ఇవాళ విచారించనున్న సీజే ధర్మాసనం..!

**హైదరాబాద్, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షల పిటిషన్‌పై హైకోర్టులో అప్పీల్ చేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేసింది. పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు సీజే ధర్మాసనం విచారించే అవకాశం ఉన్నది. గ్రూప్-1లో అక్రమాలు జరిగాయని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

-మిగతా 2 లో





## అశ్లీల కంటెంట్ పై సుప్రీంకోర్టు సీరియస్

ఓటీటీ, సోషల్ మీడియాల్లో అశ్లీల కాంటెంట్..
బ్యాన్ అంశంపై కేంద్రానికి సుప్రీం నోటీసు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఓటీటీలతో పాటు సోషల్ మీడియాల్లో అశ్లీల కాంటెంట్‌ను బ్యాన్ చేయాలా వద్దా అన్న అంశంపై కేంద్ర ప్రభుత్వ వివరణ కోరింది సుప్రీంకోర్టు . ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయ స్థానం కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. సెక్సువల్ కంటెంట్ స్ట్రీమింగ్ విషయంలో తీసుకోవాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన నిబంధనల గురించి వెల్లడించాలని కేంద్రాన్ని సుప్రీం కోరింది. జస్టిస్ బీఆర్ గవాయి, ఆగస్టిన్ జార్జ్ మాషితో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని విచారించింది.

-మిగతా 2 లో



## పద్మ భూషణ్ అవార్డు అందుకున్న బాలకృష్ణ

రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ

**న్యూఢిల్లీ ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే.2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం

-మిగతా 2 లో

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

### ఎక్కడా కానరాని మహిళలు

- కేసీఆర్ వ్యాఖ్యలపై చర్చకు సిద్ధం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన,15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి..

-మిగతా 2 లో

# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

(మొదటి తరువాయి)

ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టె-లిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టె-క్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు- నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది.

# కేసీఆర్ ప్రసంగంలో పసలేదు

(మొదటి తరువాయి)

పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు.'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు.

## అశ్లీల కంటెంట్ పై సుప్రీంకోర్టు సీరియస్

(మొదటి తరువాయి)

ఓటీటీతో పాటు సోషల్ మీడియాల్లో అశ్లీల కాంటెంట్ అంశంపై నిర్ణయం తీసుకునే అధికారం ఎగ్జిక్యూటివ్, శాసన వ్యవహారాల పరిధిలో ఉంటుందని కోర్టు చెప్పింది. ఎగ్జిక్యూటివ్, శాసన వ్యవహారాలను ఆక్రమిస్తున్నట్లు ఇప్పటికే సుప్రీంకోర్టుపై ఆరోపణలు వస్తున్నాయని జస్టిస్ గవాయి తన తీర్పులో చెప్పారు.కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. సెక్సువల్ కాంటెంట్ అంశంలో ప్రభుత్వమే ఏదైనా చేయాలని సుప్రీం ధర్మాసనం తుషార్ మెహతాను కోరింది. ప్రస్తుతం కొన్ని నిబంధనలు అమలులో ఉన్నాయని, కొన్నింటి అంశంలో సమాలోచనలు జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. పిటీషనర్ల తరపున అడ్వకేట్ విష్ణు శంకర్ జైన్ వాదించారు. లైంగిక ప్రేరేపిత కాంటెంట్‌ను నియంత్రించే అంశంలో నిబంధనలు రూపొందించాలని నేషనల్ కాంటెంట్ కంట్రోల్ అథారిటీని అయిదుగురు పిటీషనర్లను కోరారు. ఆ పిల్‌పై ఇవాళ సుప్రీం వాదనలు చేపట్టింది. కేంద్రంతో పాటు ఎక్స్ కార్పొరేషన్, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్, ఉల్లు డిజిటల్, ఆల్ట్‌బాలాజీ, ఎంయూబీఐ, గూగుల్, యాపిల్, మెటా సంస్థలకు కూడా సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది.

## పద్మ భూషణ్ అవార్డు అందుకున్న బాలకృష్ణ

(మొదటి తరువాయి)

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏ-కై-క అగ్ర నటు-డిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

(మొదటి తరువాయి)



చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ - బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు. బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు- ఉందని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రపన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ బిక్షతో ముఖ్యమంత్రి అయ్యావు అంటూ కేసీఆర్‌ను విమర్శించారు. గాంధీ కుటుంబం పెట్టిన రాజకీయ భిక్షతో దొంగ పాస్ పోర్టుల బిజినెస్ చేసుకునే మీ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కేసిఆర్ కి వెన్నతో పెట్టిన విద్య. పదేళ్లలో మీరు 60 వేల ఉద్యోగాలు ఇస్తే. మేము ఏడాదిలో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కేసిఆర్ కి గుండెల్లో గుబులు మొదలైంది. కేటీఆర్, హరీష్ రావు, కవిత ఆడుతున్న మూడు ముక్కల ఆటతో కేసీఆర్‌కి మతి భ్రమించిందని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.

## హెచ్ఆర్‌డి వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి

(మొదటి తరువాయి)

గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ- జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు- ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో రామకృష్ణారావు సోమవారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం ఆయనను అభినందించారు. ఇదిలావుంటే పదవీవిరమణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యత అప్పగించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సం(ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) వైస్ ఛైర్‌పర్సన్ గా శాంతి కుమారి పేరును ప్రభుత్వం ప్రకటించింది. సీఎస్ పదవి విరమణ తర్వాత.. ఆమె ఈ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.

## ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు

(మొదటి తరువాయి)

అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులు తరతరాలుగా అన్నదమ్ములుగా, అక్కాచెల్లెళ్లుగా జీవిస్తుంటే మాయదారి ధరణి వచ్చిన వారు శత్రువులుగా చేసుకునే విధంగా ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డ మాట వాస్తవం అని అన్నారు. దాని వల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని భూ భారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తహశీల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పరిష్కారాలు చూపుతామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మే రెండవ తేదీ నుండి హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామని అన్నారు.

## గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టులో సవాల్ చేసిన టీజీపీఎస్సీ..

(మొదటి తరువాయి)

మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగ్గా జరగలేదని పిటిషనర్లు ఆరోపించారు. గ్రూప్-1 మెయిన్స్‌లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు సింగిల్ బెంచ్ విచారణ జరిపింది. విచారణ పూర్తయి తుది తీర్పు వెలువడే వరకు నియామక పత్రాలు జారీ చేయొద్దంటూ ఆదేశాలు జారీ చేసింది. అప్పటి వరకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను కొనసాగించొచ్చని చెప్పింది.రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి సంబంధించి టీజీపీఎస్సీ జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించింది. జులై 7న ఫలితాలు విడుదల చేసింది. అనంతరం మెయిన్స్ పరీక్షలను పరీక్షలు చేపట్టింది. అక్టోబర్ 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు టీఎస్‌పీఎస్సీ మెయిన్స్ నిర్వహించింది. పరీక్షలకు సంబంధించిన ఫలితాలను ప్రకటించి.. సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టింది. మూల్యాంకనం విషయంలో పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడంతో సింగిల్ బెంచ్ జడ్జి గత వారం నియామకాలు చేపట్టొద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా సింగిల్ బెంచ్ ఆదేశాలను టీజీపీఎస్సీ సవాల్ చేసింది

## ప్రజలను మభ్య పెట్టే యత్నంలో కేసీఆర్

(మొదటి తరువాయి)

కేవలం మభ్య పెట్టే యత్నాల్లో కెసిఆర్ ఉన్నారని విమర్శించారు. బిఆర్ఎస్ తన పాలనలో ఆ పార్టీ ఏం చేసిందో, ఏం చేయలేదో చెప్పుకోలేక పోయిందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజలకే ఏమీ చేయలేని ముఖ్యమంత్రి దేశానికి ఏం చేస్తారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కాకపోతే.. అంతర్జాతీయ రాష్ట్ర సమితి పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తెరాస పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడానికి, భాజపాను విమర్శించడానికి, ప్రజలను తప్పుదోవ పట్టించడానికే వజ్రోత్సవ సభ నిర్వహించిందని సంజయ్ విమర్శించారు. 9ఏళ్ల పాలనలో తెరాస ఏం చేసిందో, భవిష్యత్తులో ఏం చేయబోతుందో చెప్పకుండా భాజపా లక్ష్యంగానే సమావేశాలు నడిచాయని అన్నారు. రాష్ట్రంలో తెరాస పతనం మరింత ప్రారంభమైందని అభిప్రాయపడ్డారు. ఆ తీర్మానాల వల్ల రాష్ట్రానికి, దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదని అభిప్రాయపడ్డారు. మోదీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థపై విమర్శలు చేసిన కేసీయార్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అప్పులపాలు చేసిందినిజం కాదా అని ప్రశ్నించారు. మోడీ విధానాల్ని ఇతర దేశాల అధినేతలు ప్రశంసించిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఈఎస్ఐ, సహారా కుంభకోణాలు వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. భాజపా మతతత్వ పార్టీ అన్న కేసీఆర్ విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. దేశానికే ఎంఐఎం పార్టీ క్యాన్సర్ లాంటిదని, అలాంటి క్యాన్సర్ గొంతులో వేసుకున్నది కెసిర్ అని ఎదురుదాడికి దిగారు. ఎంఐఎం మతపార్టీ కాదా అని ప్రశ్నించారు. అవకాశమిస్తే కేసీఆర్ ముస్లింలకు 20శాతం రిజర్వేషన్లు కూడా అమలు చేస్తారని విమర్శించారు. కాంగ్రెస్- తెరాస ఒకటేనన్న సంజయ్.. కాదని చెప్పినా జనం నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. భాజపాను ఒంటరిగా ఎదుర్కోలేక భాజపాయేతర పక్షాలు ఒక్కటవుతున్నాయని, ఎన్ని కూటములు ఏర్పడినా..తెలంగాణలో తదుపరి భాజపాదే అధికారమని స్పష్టం చేశారు. మహిళా గవర్నర్‌కు రాష్ట్రంలో కనీస గౌరవం దక్కడం లేదన్నారు.

## 2025 ఏప్రిల్ 29, మంగళవారం-తెలుగు



మాసం - పక్షం
మాసం: వైశాఖమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
ద్వితీయ: ఏప్రిల్ 28, రాత్రి 9:11 PM నుండి ఏప్రిల్ 29, సాయంత్రం 5:31 PM వరకు
తృతీయ: ఏప్రిల్ 29, సాయంత్రం 5:31 PM నుండి ఏప్రిల్ 30, మధ్యాహ్నం 2:12 PM వరకు
నక్షత్రం
కృత్తిక: ఏప్రిల్ 28, రాత్రి 9:37 PM నుండి ఏప్రిల్ 29, సాయంత్రం 6:47 PM వరకు
రోహిణి: ఏప్రిల్ 29, సాయంత్రం 6:47 PM నుండి ఏప్రిల్ 30, మధ్యాహ్నం 4:18 %ూవీ% వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:55 AM
సూర్యాస్తమయం: సాయంత్రం 6:31 PM
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: ఉదయం 6:27 AM
చంద్రాస్తమయం: సాయంత్రం 8:22 PM
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:18 AM నుండి 5:06 AM వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:48 AM నుండి 12:38 PM వరకు
అమృతకాలం: సాయంత్రం 4:40 PM నుండి 6:04 PM వరకు
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 3:22 PM నుండి 4:57 PM వరకు
యమగండం: ఉదయం 9:04 AM నుండి 10:38 AM వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 8:26 AM నుండి 9:16 AM వరకు
రాత్రి 11:04 PM నుండి 11:50 PM వరకు
వర్జ్యం: ఉదయం 9:07 AM నుండి 10:33 AM వరకు

# గెలిచిన యుద్ధాన్ని చేజార్చుకున్న మన చరిత్ర!

భారత్ సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేయగానే, పాకిస్థాన్ సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేసింది. ఇది ఒక్కసారి మన చరిత్రను తిరిగి గుర్తుచేసుకునే సందర్భం. గెలిచి కూడా ఎలా చేజారిపోయామో తెలుసుకోవాల్సిన సమయం ఇది.

**1971 డిసెంబర్ 3:**
భారత్, పాకిస్థాన్ మధ్య మూడో యుద్ధం మొదలైంది. పాకిస్థాన్ ఆక్రమణకు ప్రతిస్పందనగా భారత్ యుద్ధంలో దిగింది.

**1971 డిసెంబర్ 16:**
**భారత్ ఘనవిజయం సాధించింది.**
-పాకిస్థాన్ చీలిపోయి, బంగ్లాదేశ్ ఏర్పడింది.
-93 వేల మంది పాక్ సైనికులు భారత సైన్యానికి లొంగిపోయారు.
-5319 చదరపు కిలోమీటర్ల పాక్ భూభాగాన్ని భారత్ ఆక్రమించింది.
-భారత సైన్యం సియాల్కోట్ వరకు చొచ్చుకుపోయింది.

భారత్ చరిత్రలో ఓ స్వర్ణాక్షర ఘట్టం ఇది. ప్రపంచం ముందూ భారత్ సైనిక శక్తి ప్రశంసలు పొందింది.

**1972 జూలై 2 - సిమ్లా ఒప్పందం:**
అమెరికా, సోవియట్ యూనియన్ ఒత్తిడితో, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ, పాకిస్థాన్‌తో సిమ్లా ఒప్పందం కుదుర్చుకున్నారు.

**ఈ ఒప్పందం ప్రకారం**
-భారత్ పాక్ ఆక్రమిత భూభాగాన్ని తిరిగి ఇచ్చింది.
-93 వేల మంది ఖైదీలను విడిచిపెట్టింది.
-ఇకపై ఇరు దేశాల సమస్యలను యుద్ధం కాదు, చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని అంగీకరించింది. గెలిచిన దేశం అయినప్పటికీ, భారత్ ఒక్క డిమాండ్ కూడా పెట్టలేదు.
ఆ సమయంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ (POK) ను డిమాండ్ చేసి ఉంటే చరిత్రే వేరుగా ఉండేది.
అదీ కాకుండా, భారత్ ప్రయోజనాలకు విరుద్ధంగా తలొగ్గడం చరిత్రకారుల అభిప్రాయం.

**1960 సెప్టెంబర్ 19 - సింధు జలాల ఒప్పందం:**
ఇందుకు పూర్వమే, 1960లో భారత ప్రభుత్వం మరో విపరీత ఒప్పందం చేసుకుంది.
-సింధు నదీ జలాల్లో 80% హక్కు పాకిస్థాన్‌కు,
-కేవలం 20% భారత్‌కు మాత్రమే లభించిందని ఒప్పందం కుదిరింది. ఈ రెండు ఒప్పందాల వల్ల భారత్ జలవనరులు, భూభాగంపై తన హక్కులను పాక్షికంగా కోల్పోయింది.


**2025:**
ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం, దేశ ప్రయోజనాలను రక్షించేందుకు పురోగమిస్తూ, సింధు జలాల ఒప్పందాన్ని పునః సమీక్షించేందుకు ముందడుగు వేసింది.
దీనిపై స్పందించిన పాకిస్థాన్, సిమ్లా ఒప్పందం రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

**తుది మట్లాడుక:**
గెలిచిన యుద్ధాన్ని చేతులు దులుపుకుని వదులుకోవడం చరిత్రలో అరుదైన దురదృష్టం.
భారత్‌కు కలిగిన అవకాశాలను చక్కగా ఉపయోగించుకోకపోవడం వల్లే ఇప్పటికీ పాక్‌తో సమస్యలు కొనసాగుతున్నాయి. ఈ రోజు పాత తప్పుల్ని గుర్తు చేసుకుని, కొత్త వ్యూహాలతో దేశ ప్రయోజనాలను కాపాడుకునే సమయం. చరిత్ర పాఠాలను మర్చిపోకూడదు. తప్పుల పునరావృతం జరగకూడదు.

వ్యాసకర్త
చెరుకు జంగయ్య గౌడ్



# భూభారతి చట్టం చరిత్రాత్మకం





**-సీసీఎల్‌ఏ కమిషనర్, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్....**
**-భూ భారతిపై సీసీఎల్‌ఏ ఉద్యోగులకు అవగాహన సదస్సు...**
**-కేక్ కట్ చేసి రెవెన్యూ ఉద్యోగులకు, రైతులకు శుభాకాంక్షలు తెలిసిన మిట్టల్...**

**హైదరాబాద్, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వం నూతనంగా రూపొందించిన భూ భారతి చట్టం - 2025 చరిత్రాత్మకం అని సీసీఎల్‌ఏ కమిషనర్, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అన్నారు. సీసీఎల్‌ఏ కమిషనర్, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి హోదాలో నవీన్ మిట్టల్ భూ భారతి చట్టం -2025 రూపకల్పనలో కీలక భూమిక పోషించడం తో పాటు రెవెన్యూ సర్వీసెస్ సేవలను బలోపేతం చేయడంలో ప్రధాన భూమిక పోషించిన సంగతి విదితమే. భూ భారతి చట్టం ప్రారంభోత్సవం తర్వాత సోమవారం తొలిసారి సీసీఎల్‌ఏ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా సీసీఎల్‌ఏ నవీన్ మిట్టల్ %ు% సీసీఎల్‌ఏ సెక్రటరీ మంద మకరందు లను తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సీసీఎల్‌ఏ ఉద్యోగులు కలిసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రైతులకు, రెవెన్యూ ఉద్యోగులకు నవీన్ మిట్టల్, మకరందు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. అనంతరం సీసీఎల్‌ఏ కార్యాలయ ఉద్యోగులకు భూ భారతి చట్టం - 2025 పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ఉద్యోగులకు చట్టం అనివార్యత, చట్టంలోని ప్రతి క్లాజ్ తో పాటు రూల్స్ పై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర కోశాధికారి మల్లేశ్, టీజీఆర్ఎస్ఏ సీసీఎల్‌ఏ విభాగం అధ్యక్షులు రాంబాబు, కార్యదర్శి కృష్ణ చైతన్య, సీసీఎల్‌ఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.శ్రీకాంత్ రెడ్డి, కె.మంజుల, ఎం.సాయి కృష్ణ, పి.సురేష్ కుమార్, కార్యాలయ సహాయక కార్యదర్శులు, అదనపు సహాయ కమిషనర్లు, పెద్ద సంఖ్యలో సీసీఎల్‌ఏ విభాగం ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సోలిపూర్ రైల్వే బ్రిడ్జి వద్ద విషాదం



**షాద్ నగర్, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్ంప్రెస్)**
సోలిపూర్ రైల్వే బ్రిడ్జి సమీపంలో జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి రైలు నుండి జారి మరణించిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటన 2025 జనవరి 9వ తేదీ సాయంత్రం సుమారు ఎనిమిది గంటల సమయంలో జరిగింది. తీవ్ర గాయాలపాలైన వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అతను ప్రాణాలు కోల్పోయారు. మృతుడు మహబూబ్ నగర్ నుండి శంషాబాద్ వరకు ప్రయాణించేందుకు టికెట్ కొనుగోలు చేసినట్లు నిర్ధారించబడింది. కానీ, ఈ ప్రమాదం జరిగిన తరువాత దాదాపు మూడు నెలలు గడుస్తున్నప్పటికీ, అతని కుటుంబ సభ్యులు ఇప్పటివరకు రైల్వే పోలీసులను సంప్రదించలేదు. మృతుడి వద్ద రైలు టికెట్ ఉన్నందున అతనికి ఇన్సూరెన్స్ వర్తించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ వ్యక్తి గురించి వివరాలు తెలిసిన వారు షాద్ నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్వర్ ని 98480 90426 నంబర్ ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై ప్రజలు సహకరించి, మృతుడి కుటుంబానికి అవసరమైన సాయం అందేలా చేయగలరని రైల్వే అధికారులు కోరుతున్నారు.

## సొంత కంపెనీ ఎంప్లాయిస్కే కుచ్చుటోపీ పెట్టిన నందా పుడ్స్




**కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 127 డివిజన్ నంద ఫుడ్స్ అనే పేరు మోసిన కంపెనీ రంగారెడ్డి నగర్ లో గత 20 సంవత్సరాలుగా తన దగ్గర పనిచేస్తున్న ఎంప్లాయిస్ కి ఈపీఎఫ్ కడుతున్నామని చెప్పి వారి జీతాలను కట్ చేసి ఇప్పుడు ఈపీఎఫ్ అప్లై చేసుకుంటే ఎవరికి ఈపీఎఫ్ అమౌంట్ రావట్లేదు. ఏంటా అని ఆరా తీస్తే ఎన్నో అవకతవకలు జరగాయని ఎంప్లాయిస్ పేరు తప్పుగా రాయడం ఎంప్లాయిస్ కి ఎలాంటి పిఎఫ్ స్లిప్స్ ఇవ్వకపోవడం ఎన్నో సంవత్సరాలుగా కంపెనీ చుట్టూ తిరుగుతున్న బాధితులు. ఈరోజు నందా ఫుడ్స్ కంపెనీలో నిర్వహించిన ఉమ్మడి జన సమన్వయ కార్యక్రమంలో పాల్గొన్న సయ్యద్ జిశాన్ అహ్మద్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ని కలిసి నందా ఫుడ్స్ కంపెనీ బాధితులు తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు ఈ విషయమై విలేకరులు అడగగా బాధితులకు అండగా ఉంటానని వారి పీఎఫ్ అమౌంట్ అతి త్వరలో వారికి వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తైలం శ్రీనివాస్,నాగరాజ్, ఎల్లయ్య, బాల కృష్ణ, గురువా రెడ్డి, శ్యామ్ మరియు ఇఎస్ఐ పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## వెల్దండలో కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**వెల్దండ, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏప్రిల్ 28న కళ్యాణ్ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారని, భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో వెల్దండ ఎమ్మార్వో కార్తీక్ కుమార్, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పర్వత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంజీవ్ కుమార్ యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, రషీద్, మట్ట భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాలు ప్రారంభం



**వెల్దండ, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ పట్టణ పరిధిలోని గుండాల గ్రామంలో ఏకలవ్య పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాలు ఏప్రిల్ 29 నుంచి మే 9, 2025 వరకు జరుగుతాయని పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 26న ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు తమ ఫలితాలను టీజీఈఎంఆర్ఎస్ వెబ్‌సైట్ ద్వారా పరిశీలించవచ్చని, ఎంపికైన విద్యార్థుల జాబితాను పాఠశాల నోటీసు బోర్డుపై ప్రదర్శించినట్లు వెల్లడించారు. ప్రవేశప్రక్రియలో ర్యాంకు కార్డు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, బదిలీ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం వంటి అన్ని అవసరమైన పత్రాలను తప్పనిసరిగా సమర్పించవలసిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అసంపూర్ణ పత్రాలతో ప్రవేశం అనుమతించబడదని ప్రదీప్ కుమార్ స్పష్టంగా తెలిపారు. ఈ ప్రవేశ ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఈ కార్యక్రమం మైలురాయిగా నిలుస్తుందని పాఠశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటకి తీయటం కోసం, నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ సంప్రదించండి.

అన్ని వేళాల మీతో పాటు ఉంటుంది.

ఈమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

## మోటకొండూరు పీఏసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో



**మోటకొండూర్,ఏప్రిల్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**

మోటకొండూరు మండల కేంద్రంలోని పీఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం భువనగిరి ఆర్డీవో ఆకస్మిక తనిఖీ చేసారు.పీఏసిఎస్ సెంటర్ లో మంచినీరు, కరెంట్, లైటింగ్ సమస్యలు లేకుండా చూడాలని మరియు రోజుకు కనీసం ముడు లారీలు ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు పంపాలి అని మరియు రైతులకు ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలి అని సెంటర్ ఇంచార్జ లకు మరియు అధికారులను ఆదేశించరు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించిన కేటిఆర్

–బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా తనకు ఇచ్చిన పనిని విజయవంతంగా పూర్తి చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి




**షాద్ నగర్, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వరంగల్ లోని ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన హుస్నాబాద్ మరియు ఇతర కార్యక్రమాల ఏర్పాటులో చేయాల్సిన కొన్ని పనులను చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్సి నవీన్ రెడ్డికి సూచించారు.ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పిన పనిని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దగ్గరుండి పూర్తి చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేకంగా అభినందిస్తూ రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే మరిన్ని కార్యక్రమాల ఏర్పాటులో చురుకుగా పాల్గొనలని అభినందిస్తూ నీకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశిర్వధించాడు.ఈ సందర్బంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్క బీఆర్ఎస్ నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేశారు.

# మాదకద్రవ్యాలు, గంజాయి,డ్రగ్స్ నిర్మూలన అవగాహన వాల్ పోస్టర్ ఆవిష్కణ

–మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ నిర్మూల అందరి సామాజిక బాధ్యత

–డ్రగ్స్, గంజాయి మత్తుతో జీవితం నాశనం అవుతుంది

–మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ వినియోగించిన, రవాణా చేసిన శిక్షలు తప్పవు ఎస్పీరావులగిరిధర్



**వనపర్తి,ఏప్రిల్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

గంజాయి, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ నిర్మూలన అందరి సామాజిక బాధ్యత అని, డ్రగ్స్ గంజాయి మత్తు తో జీవితం నాశనం అవుతుందని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసుకార్యాలయంలో వనపర్తి రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ వాడకాన్ని నిషేధిస్తూ డ్రగ్స్ నిర్మూలనలో బాగంగా ఏర్పాటు చేసిన అవగాహన పోస్టర్ ను జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి, వల్ల సమాజంలో యువ శక్తి విచ్చిన్నం అవుతుందని డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. ప్రజలు డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. యువత, విద్యార్థులు దేశ సంపద, దేశభవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నదని విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుందని మంచి భవిష్యత్తును కోల్పోతారని, అదోవ్యసనంగా మారుతుందని తెలిపారు. వీటిని వినియోగించే వారికి సమాజంలో చెడ్డపేరు వస్తుందని అన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారు అన్నారు, ఇది మన దేశ యువ శక్తిని నిర్వీర్యం చేస్తుందన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, సరఫరా చేయడం తీవ్రమైన నేరం అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన వారి గురించి సమాచారం ఇవ్వండి వీరికి కౌన్సిలింగ్ ఇస్తాము వారిలో మార్పునకు కృషి చేస్తామని అన్నారు. వనపర్తి జిల్లాలో డ్రగ్స్ లేకుండా నిర్మూలించడం మన అందరి బాధ్యత అన్నారు. మత్తు పదార్థాలైన డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం సంయుక్తంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీరాములు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి , జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, డా . ఏ. శ్రీనివాసులు, వనపర్తి సీఐ కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ అమర్, పాలకవర్గ సభ్యులు, అహమద్, రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్, ఆర్. రాజేందర్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూపర్వైజర్, మహేష్,రెడ్ క్రాస్ సభ్యులు, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

–అధికారులకు జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి ఆదేశం



**వనపర్తి,ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనప కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 80 ఫిర్యాదులు వచ్చాయన్నారు. అనంతరం రెడ్ క్రాస్ ద్వారా రూపొందించిన యాంటీ డ్రగ్స్ అవగాహన గోడ పత్రికను అదనపు కలెక్టర్, వైద్య అధికారులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని అందించే భూ భారతి చట్టం

– జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి






**కందుకూరు, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జిల్లాలో భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం 2025, రైతులకు, గ్రామీణ ప్రజలకు ఎంతో ప్రయోజనాన్ని అందిస్తుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ చట్టాన్ని పరిచయం చేస్తూ కందుకూరులోని టంకరీ రాంరెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి చట్టంలోని కీలక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. ఈ చట్టం, రైతుల భూముల విషయమై ఉన్న భద్రతా భావాన్ని పెంచి, సమస్యలు సులభంగా పరిష్కరించేలా రూపొందించబడిందని కలెక్టర్ వివరించారు. ఈ చట్టం ద్వారా భూముల లావాదేవీలు, రిజిస్ట్రేషన్, నిషేధిత భూముల మార్పులు, సాదా బైనామాల సమస్యలపై స్పష్టతను కల్పించగలమని తెలిపారు. ఇంతేకాక, గ్రామీణ ప్రజలు మరియు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక అధికారులే గ్రామానికి వెళ్లి సేవలు అందిస్తారని అన్నారు. మరియు భూసర్వేలో హద్దులు, కొలతలు, వివరాలను ఒకే పుస్తకంలో పొందుపరచే "భూధార్" విధానం భవిష్యత్తులో అమలులోకి వస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ ఉత్తర్వులపై అభ్యంతరాల ఉంటే, తహసీల్దార్ స్థాయి నుండి కలెక్టర్ స్థాయి వరకు అప్పీల్ చేసే అవకాశం ఈ చట్టంలో ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ మరియు అనేక మంది రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత



**రంగారెడ్డి, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాకి చెందిన 51 ఫిర్యాదులు స్వీకరించగా, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 16, ఇతర విభాగాలకు 21 ఫిర్యాదులు వచ్చాయి. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల అధికారులు, తహసీల్దారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పారంభించిన మంత్రి పొంగులేటి

**అశ్వారావుపేట ఏప్రిల్ 28: ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిని వందపడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేస్తూ నూతనంగా నిర్మించిన భవన సముదాయాలను రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణం సమాచార పౌరసంబందాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విట్యాల గ్రామంలో "గావ్ చలో, బస్తీ చలో"

హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య




**ఫరూఖ్ నగర్ , ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఫరూఖ్ నగర్ మండలం విట్యాల గ్రామంలో మండల అధ్యక్షులు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో "గావ్ చలో, బస్తీ చలో" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్యలు పాల్గొనడం జరిగింది. కేంద్రప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి వెల్లి తెలియజేయడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య ఇరువురు మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు ఇచ్చే పౌష్టిక ఆహారం మొత్తం కేంద్రం నిదులే అన్నారు. అంత్యోదయ స్కీమ్ ద్వారా 35 కిలోల ఉచిత బియ్యం కేంద్రం నిదులే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అనేక సంక్షేమ పథకాల్లో కేంద్రం వాటా పెద్ద మొత్తం లో ఉందన్నారు. ప్రతి సంక్షేమ పథకంలో మన కేంద్ర ప్రభుత్వం నిధులున్నాయి కాబట్టి ప్రజలకు వివరింగా వివరించాలని కార్యకర్తలకు సూచించడం జరిగింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేసే విదంగా కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, బోయ కుర్మయ్య, పసుపుల ప్రశాంత్,మిద్దె గణేష్,శక్తి కేంద్ర ఇంచార్జి విష్ణు,పోలింగ్ బూత్ అధ్యక్షులు వెంకటేష్, విట్యాల నర్సింహా,శివ శంకర్, హన్మంత్, రెడ్య, నర్సింహా, పాష,రవి, యాదయ్య,రాజు, హర్య తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో అగ్నిప్రమాదం



**తెలంగాణ,ఏప్రిల్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నల్లగొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. పవర్ ప్లాంట్ మొదటి యూనిట్‌లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. సోమవారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో మొదటి యూనిట్‌లోని బాయిలర్ నుంచి ఆయిల్ లీక్ అయింది. అదే సమయంలో కింద వెల్డింగ్ చేస్తుండగా మంటలు అంటుకున్నాయి. క్రమంగా అవి యూనిట్ మొత్తానికి వ్యాపించడంతో పెద్ద ఎత్తున అగ్ని కీలలు ఎగసిపడుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. సకాలంలో మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ నేపథ్యంలో 600 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి నిలిచిపోయింది. ట్రయల్ రన్‌కు సిద్ధమవుతుండగా ప్రమాదం చోటుచేసుకోవడం గమనార్హం. ఈ ఏడాది ఫిబ్రవరి 14న కూడా యాదాద్రి పవర్‌ప్లాంటులో ప్రమాదం జరిగింది. యాష్ ప్లాంట్ ఈఎస్‌పీ వద్ద కాలిన బూడిద పడటంతో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్లాంటులోని రెండో యూనిట్ నుంచి ప్రస్తుతం 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పతి చేస్తున్న క్రమంలో ఈఎస్‌పీ వద్ద యాష్ జామ్ కావడంతో ట్రిప్ అయ్యి బాయిలర్ నిలిచిపోయింది. జామ్ అయిన యాష్‌ను తొలగిస్తున్న క్రమంలో ఒక్కసారిగా వేడి బూడిద మీద పడి ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు.

# ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**వంగూరు, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వంగూరు మండల పరిధిలోని ఆంజనేయ స్వామి ఆలయం విశేష దృశ్యాలకు వేదికైంది. ఏప్రిల్ 28న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, సిబిఎం చైర్‌పర్సన్ డాక్టర్ అనురాధ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంగూరు గేటు వద్ద ఆలయాన్ని సందర్శించిన నాయకులు, కార్యకర్తలు ఆ పూజ కార్యక్రమంలో భాగస్వామ్యులయ్యారు. ఎమ్మెల్యే, అనురాధ గారి ఆహ్వానం మేరకు కార్యకర్తలు ఆలయానికి వచ్చిన అనంతరం, అందరూ కలసి అచ్చంపేటకు బయలుదేరారు.

## గాజులరామారంలో నీటి సమస్యలపై
# ఎండీ తో చర్చించిన రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ ప్రజలు గత రెండు నెలలుగా 15 రోజులకు ఒకసారి మాత్రమే నీటిని పొందుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని బీజేపీ నాయకుడు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి నీటి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సెవరేజ్ బోర్డు ఖైరతాబాద్ హెడ్ ఆఫీస్‌లో ఎండీ అశోక్ రెడ్డిని కలిసి, నీటి సరఫరాను రోజువారీగా అందించేందుకు ప్రణాళికలు రూపొందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదే విధంగా, మోడీ బిల్డర్స్ మరియు ఒక్షిత్ బాలాజీ లేఅవుట్లలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనుల కోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు. తద్వారా, ఐడిపిఎల్ ప్రజావాణిలో కాలనీ వాసులతో కలిసి నీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలపై సంబంధిత అధికారులకు వినతులు అందజేశారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు మరింత సమర్ధంగా పని చేయాల్సిన అవసరాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, ఐఎన్టీయూసి నాయకులు నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లయ్య కాక, బాలకృష్ణ, గురువా రెడ్డి, శ్యామ్, ఐఈఎస్ఐ మరియు పీఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక దృఢత్వం పెరుగుతుంది

-బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...



**కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్. నాయక్ నందు సుమారు 2.90 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇండోర్ షటిల్ కోర్ట్స్ క్రీడా ప్రాంగణాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పిల్లలు మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా క్రీడల్లో ప్రోత్సహించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో షటిల్ కోర్ట్స్ క్రీడా ప్రాంగణం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, శేషా చారి, దుర్గా రావు, భాస్కర్ రెడ్డి, హరిబాబు యాదవ్, నర్సింగ్ రావు, శ్యామ్, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రావు, పద్మ, అనిల్, శ్రీదేవి, సరిత, ఉమా, స్వర్ణ, ఎస్.ఆర్.నాయక్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సదానంద చారి, ప్రభాకర్, జనప్రియ భాస్కర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల పై ధాన్యాన్ని ఆరబెటకుడదు

-దౌల్తాబాద్ ఎసై ప్రేమ్ దీప్ కుమార్

**దౌల్తాబాద్ ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రోడ్లపైన ధాన్యాన్ని ఆరబెట్టడానికి పొయొద్దని ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ సూచించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆం దోళన వ్యక్తం చేశారు. రోడ్లపై పోసిన ధాన్యంపై టార్పలిన్ కవ ర్లను కప్పడంతో.. రాత్రి సమయంలో అది కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఈ ప్రమాదాల్లో కొందరి ప్రాణాలు పోతుండగా.. చాలా మంది వికలాంగులుగా మారుతున్నారన్నారు. కాబట్టి రైతులు రోడ్లపై ధాన్యం పోయకుండా.. కల్లాలోగానీ, పొలంలోనే గానీ ధాన్యం ఆరబెట్టుకోవా లన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్లపై పోయొద్దని సూచించారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.
**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# మేకగూడా నాట్కో ఫార్మా వద్ద సమావేశం

-కార్మికుల హక్కులను కాల రాస్తే సహించం
-కార్మికుల న్యాయబద్ధమైన కోరికల విషయంలో యాజమాన్యం కలుగచేసుకుంటే చేసుకుంటే మేము చూస్తూ ఊరుకోం
-మెదక్ ఎంపీ రఘునందన్ రావు హెచ్చరిక
-నాట్కో ఫార్మా మజ్దూర్ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి హాజరు
-హాజరైన బిజెపి నేతలు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, దేపల్లి అశోక్ గౌడ్ తదితరులు



**కొత్తూరు, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కార్మికుల హక్కులను కాల రాస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని మెదక్ పార్లమెంట్ సభ్యులు, నాట్కో ఫార్మా మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు రఘునందన్ రావు హెచ్చరిక జారీ చేశారు. సోమవారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం మేకగూడా నాట్కో కంపెనీ వద్ద మజ్దూర్ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు, యూనియన్ గౌరవాధ్యక్షులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, యూనియన్ ప్రధాన కార్యదర్శి రమేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, జిల్లా నేత దేపల్లి అశోక్ గౌడ్, అరవింద్ చారి మాణిక్యం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. కార్మికుల హక్కులకు సంబంధించి యాజమాన్యం పట్టించుకోకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని తెలిపారు. కార్మిక చట్ట ప్రకారం ఎన్నికలు జరపాల్సి ఉండగా యాజమాన్యం ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని ప్రశ్నించారు. ఉద్యోగ భద్రత, కార్మికులకు రావలసిన హక్కుల విషయంలో మజ్దూర్ యూనియన్ రాజులేని పోరాటం చేస్తుందని వివరించారు. కార్మికులు చెబుతున్న అనేక సమస్యలను తెలుసుకోవడం జరిగిందని వారు కోరిన విధంగా కంపెనీలో కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మజ్దూర్ యూనియన్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. యూనియన్ ఎన్నికల విషయంలో యాజమాన్యం ఇబ్బందులను సహించబోమని యూనియన్లు తెచ్చుకుంటే షో కాస్ నోటీసులు ఇస్తాం ఉద్యోగాలు తీసేస్తాం అని బెదిరింపులు ఉండరాదని హెచ్చరించారు. కార్మికుల న్యాయబద్ధమైన కోరికల విషయంలో యాజమాన్యం చేసుకుంటే తాము కూడా చూస్తూ ఊరుకోమని తాము కూడా అన్ని విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్మికులు తమ ఇచ్చిన పూర్వకంగా ఏ యూనియన్ లోనైనా ఉండవచ్చని కానీ యాజమాన్యం వారిని బెదిరింపులకు దిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నాట్కో కార్మికులకు అండగా నిలబడతామని స్పష్టం చేశారు. యూనియన్ ఎన్నికల విషయంలో యాజమాన్యం ఇలాంటి ఇబ్బందులు సృష్టించకూడదని హెచ్చరించారు. కార్మికులకు స్వేచ్ఛ సమానత్వం ఉద్యోగ భద్రత విషయంలో అండగా నిలబడతామని స్పష్టం చేశారు. జనరల్ బాడీ మీటింగులో పూర్తి స్థాయి కమిటీని నియమించుకున్నారు . కార్మిక నాట్కో ఫార్మా మద్దూర్ యూనియన్ కెమికల్ డివిజన్ మేక గూడ, విలేజ్ , మండల్ నందిగాంమ, ప్రెసిడెంట్ గా రఘునందన్ రావు మెదక్ ఎంపీ, జనరల్ సెక్రెటరీ ఏ రమేష్, అడ్వైజర్ శ్రీ వర్ధన్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ , టి .శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్ కే .నాగభూషణం సిహెచ్ .శ్రీనివాస్ జి .నరసింహ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సత్యం రెడ్డి గారు. జైంట్ సెక్యూరిటీ పీ .విష్ణు , ఎన్ని యాదిరెడ్డి .ఎన్ రామకృష్ణ.ఆర్గనైజేషన్ సెక్రటరీ ఆర్ రామ్ సింగ్ .కె బాబు ఆర్ రామదాస్ .వై,శ్యామ్ సుందర్ రెడ్డి .ట్రెజర్ ఆర్ శేఖర్ గారు కమిటీ మెంబర్స్ .అల్వాల్ రమేష్ ఏ శివ నారాయణ ,ఆర్ కుమార్ పి.శ్రీనివాసరెడ్డి ఎస్ సతీష్ , డి యాదయ్య జి, నరేష్, ఏ ,ఆంజనేయులు వి పాండు .వై ,మల్లేష్ పి .రాములు పి రాజు ఎస్ రాందాస్, పి .పురుషోత్తం రెడ్డి ,శ్రీ రాజేందర్ ఏ రవీంద్రనాథ్ టీ చరన్ సింగ్.మరియు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..కార్యక్రమము విజయవంతం చేసిన కార్మికులకు దన్యవాదాలు తెలియజేశారు .

# సివిల్స్ అభ్యర్ధులకు స్ఫూర్తి నిస్తున్న మహేష్ భగవత్

-అభినందనలు తెలిపిన రాచకొండ రాచప్ప సమితి




**హైదరాబాద్ ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేశ వ్యాప్తంగా సివిల్స్ వ్రాసిన అభ్యర్థులకు నైపుణ్యత, పెంచడం,ర్యాంకులు సాధించడం,స్ఫూర్తి నిస్తోన్న రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ (శాంతి భద్రతలు) మహేష్ భగవత్ అభినందనీయులని రాచకొండ రాచప్ప సమితి కొనియాడింది ప్రతి సారి నిర్వహిస్తోన్న సివిల్స్ లో అత్భుత ఫలితాలు అందిస్తోన్న మహేష్ భగవత్ గొప్ప పరిపాలనాదీషులను తర్ఫీదు గావిస్తున్నారని వారి కృషి పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవచూపి పద్మశ్రీ అవార్డు కొరకు సిపారసు చేయాలనీ రాచప్ప సమితి అధ్యక్ష,ప్రధాన సలహా దారులు బద్దుల కృష్ణ కుమార్,కడారు అంజి రెడ్డి లు ప్రభుత్వాన్ని కోరారు,

# ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల ధర్నా



**వలిగొండ,ఏప్రిల్ 28 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోతుకుంట ఐకెపి కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతుల ఇబ్బందులను పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం లోతుకుంటకు చెందిన రైతులు నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండ భువనగిరి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత పదిహేను రోజుల క్రితం ప్రారంభం చేసిన ధాన్యం కొనుగోళ్లను ఇంకా ప్రారంభించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు కలుకూరి రామచందర్, వలిగొండ పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య, రైతులు రాచకొండ కిష్టయ్య, శీల పాండు, తోటకూరి ఇస్తారి, రాచకొండ సత్తయ్య, సంకబుడ్డి శ్రీను పాల్గొన్నారు.

# భారత నావికాదళంలోకి రఫేల్ యుద్ధ విమానాలు..

**మెగా డీల్‌పై సంతకాలు చేసిన ఇరు దేశాలు**



భారత సైనిక దళాల సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రఫేల్ మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి ఫ్రాన్స్ దేశంతో భారత్ ఇటీవలే ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఆ ఒప్పందంపై ఇరు దేశాలూ సంతకాలు చేశాయి. భారత్, ఫ్రాన్స్ ప్రభుత్వాల మధ్య కుదిరిన ఈ భారీ ఒప్పందం విలువ 7.6 బిలియన్ డాలర్లు. అంటే భారత కరెన్సీలో రూ.64,000 కోట్లన్నమాట.ఒప్పందంలో భాగంగా భారత నావికాదళానికి ఫ్రాన్స్ నుంచి 22 సింగిల్ సీటర్, నాలుగు టు సీటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు రానున్నాయి. దీంతోపాటు వీటి నిర్వహణ, స్పేర్లు, లాజిస్టికల్ సపోర్ట్, శిక్షణకు సంబంధించిన అంశాలు సకాలంలో పూర్తయ్యేలా ఫ్రాన్స్ ప్రభుత్వమే చూసుకుంటుంది. వాయుదళ శక్తిని పటిష్టం చేసే లక్ష్యంతో రఫేల్ యుద్ధ విమానాలను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది. శక్తివంతమైన ఆధునిక ఆయుధ వ్యవస్థలను కలిగి ఉండే రఫేల్ యుద్ధ విమానాలు భారత నౌకాదళ పోరాట శక్తిని బలోపేతం చేయనున్నాయి. నాలుగేళ్లలో రఫేల్ యుద్ధ విమానాల సరఫరా ప్రారంభమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇక ఒప్పందం ప్రకారం.. తొలిబ్యాచ్ 2029లో రావొచ్చని.. 2031 నాటికి మొత్తం చేతికొచ్చే అవకాశాలున్నాయి.

# కుప్పగండ్లలో ఉగ్రవాద దాడిపై నిరసన ర్యాలీ



**వెల్దండ, ఏప్రిల్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో జమ్మూ కాశ్మీర్ పహాల్గంలో జరిగిన ఉగ్రవాద దాడిలో మరణించిన భారత పర్యాటకులకు సానుభూతి తెలుపుతూ గ్రామస్థులు నిరసన ర్యాలీ నిర్వహించారు. యువ నాయకుడు ముక్తాల రమేష్ ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం నుండి గ్రామపంచాయతీ కార్యాలయం మరియు అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులు వెలిగించి, "భారత్ మాతాకీ జై" నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, చిన్నారులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తలసాని వెంకటరెడ్డి, నారకట్ల రమేష్ యాదవ్, ఎండి బాబా, దేశం దామోదర్ రెడ్డి, బాలరాజు, దుబ్బ కృష్ణయ్య, గోరేటి జంగయ్య, మెరుగు వెంకయ్య, మెరుగు శీను, బొచ్చు బాలరాజు, గోరేటి కృష్ణ, దేశం రాజేశ్వర్ రెడ్డి, కొమ్మగోని రమేష్, ఎండి సద్దాం తదితరులు ఈ ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నాయకుల ధర్నా





**భువనగిరి,ఏప్రిల్ 28 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలు దేరారు అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుకు చిత్తశుద్ధి చూపకపోవడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాలో ఘోరరోడ్డు ప్రమాదం

**తిరుపతి, ఏప్రిల్ 28 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
ఆంధ్రప్రదేశ్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. తిరుపతిలో జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో అక్కడిక్కడే ఐదుగురు మృతిచెందారు.. ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి.. పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై పాకాల మండలం తోటపల్లి దగ్గర ఘోరు ప్రమాదం చోటు చేసుకుంది.. కం-టైనర్ వాహనం కిందకు దూసుకెళ్లింది కారు.. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.. ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా.. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, 9 ఏళ్ల బాలుడు ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు.. అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు.. ప్రమాదానికి గురైన వాహనం.. తమిళనాడు రిజిస్ట్రేషన్ నంబర్ కలిగి ఉండడంతో.. మృతులు కూడా ఆ రాష్ట్రానికి చెందినవారిగానే అనుమానిస్తున్నారు..

# అధికారం పోయినా అహంకారం తగ్గలేదు

**కెసిఆర్ తీరుపై మండిపడ్డ మంత్రి పొంగులేటి**



**గజ్వేల్, ఏప్రిల్ 28 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
అధికారం కోల్పోయినా కెసిఆర్‌కు ఇంకా అహంకారం తగ్గలేదని, కడుపు నిండా విషం నింపుకొని..మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిప్పులు చెరిగారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా, వర్గల్ మండలం, శాకారం టిజిఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయనతోపాటు- మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన దేవత సోనియా గాంధీకి సాష్టాంగ ప్రణామం చేసిన కెసిఆర్.. కాలం తిరగబడి ప్రజలు బుద్ధి చెప్పడంతో కాంగ్రెస్‌ను విలన్‌గా చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఖజానాను నిండా ముంచిన కెసిఆర్ కనీసం గ్రామస్థాయి సర్పంచులకు కూడా బిల్లు ఇవ్వకపోగా, తప్పును తమపై నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నియంతలా వ్యవహరించిన కెసిఆర్ సొంత పార్టీ ఎంఎల్‌ఎలను కూడా కలిసేందుకు ఒప్పుకోలేదని వ్యాఖ్యానించారు. ఇపుడు తగుదునమ్మా అంటూ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. రైతులు ఆత్మగౌరవంతో బ్రతికేందుకే తాము భూ భారతి చట్టం తీసుకువచ్చామని, తమ అక్రమాలు బయటపడతాయనే బిఆర్‌ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. తాము రైతులకురూ.2 లక్షల రుణమాఫీ చేసినందుకా, మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నందుకా, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నందుకా, పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నందుకా, మీ ఏడుపులు, పెడబొబ్బలు అంటూ కెసిఆర్ ను ప్రశ్నించారు. రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టు-కోగా, గజ్వేల్ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు కేటాయిస్తున్నట్లు- తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మనూ చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్, ఎంఎల్‌ఎ నాయిని రాజేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షుడు తుకుంట నర్సారెడ్డి, డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, నాయకుడు భూమ్ రెడ్డి ఎలక్షన్ రెడ్డి, గజ్వేల్, వంటిమామిడి, కొండపాక మార్కెట్ కమిటీ- ఛైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌డిఓ చంద్రకళ, తహసిల్దార్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కారు ప్రమాదంలో వ్యక్తి మృతి



**తాడూరు ఏప్రిల్ 28 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
తాడూరు మండల పరిధిలోని గుంత కోడూర్ శివారు దగ్గర కారు ప్రమాదంలో స్కూటీ పై వెళ్తున్న పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామానికి చెందిన రాములు( 50) కారు ప్రమాదంలో దుర్మరణం చెందడం జరిగింది వివరాల్లోకి వెళితే తాడూరు నుండి వస్తున్న కల్వకుర్తి వైపు వెళ్తున్న షిఫ్ట్ కారు తాడూరు శివారు దగ్గర రాగానే కల్వకుర్తి నుండి. కల్వకోలు గ్రామానికి వెళ్తున్న రాములు తాడూరు శివారులోకి రాగానే అతివేగంగా దూసుకొచ్చిన కారు స్కూటీపై రాములు ని అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో రాములు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది తాడూరు పోలీసులు వచ్చి రాములు ని నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది కారును అక్కడే వదిలిపెట్టి వెళ్లినట్టు సమాచారం పోలీసులు కారును స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది అదేవిధంగా పోలీసులు కేసు నమోదు కేసు విచారణ ప్రారంభించడం జరిగింది ఇంకా పూర్తి వివరాలు తెలియ రావాల్సి ఉంది.

# కేటీఆర్‌కు ప్రమాదం

**జిమ్‌లో వర్కవుట్ చేస్తుండగా గాయం**



**హైదరాబాద్ ఏప్రిల్ 28 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రమాదానికి గురయ్యారు. జిమ్‌లో వర్కవుట్ చేస్తుండగా ఆయన గాయపడ్డారు. వెన్నుపూసలో గాయం కావడంతో కొద్దిరోజులు బెడ్ రెస్ట్ తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ విషయాన్ని కేటీఆర్ తన ట్విట్టర్ (ఎక్స్) ఖాతా ద్వారా వెల్లడించారు వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అక్కడ బిగిసింది పిడికిళ్లు కాదు.. పిడుగులు అని వ్యాఖ్యానించారు. అవి స్వరాలు కాదు.. భాస్వరాలు అని పేర్కొన్నారు. నాడు చెరలబడ్డ తెలంగాణ విముక్తి కోసం.. నేడు చెరబట్టిన తెలంగాణ విముక్తి కోసం జనాలు కదిలివచ్చారని కేటీఆర్ అన్నారు. లాఠీలు, తూటాలు, కేసులు, జైళ్లు .. ఈ నేలకు కొత్త కాదని తెలిపారు. నాడు స్వాతంత్ర్య సమరం నుంచి, సాయుధ రైతాంగ పోరాటం వరకు, నాన్ ముల్కీ ఉద్యమం నుంచి 2014 తెలంగాణ రాష్ట్ర సాధన వరకు ఈ పిడికిళ్లే పిడుగులై గర్జించాయని అన్నారు. ఈ అరాచక, అసమర్థ కాంగ్రెస్ పాలనను పారద్రోలే వరకు.. గర్జిస్తూనే ఉంటాయని స్పష్టం చేశారు.

# టెన్త్ మెమోల్లో మార్కులతో పాటు గ్రేడింగ్



**హైదరాబాద్ ఏప్రిల్ 28 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
పదో తరగతి మార్కుల మెమోలను ఎలా ముద్రించాలన్న అంశానికి సర్కారు ఎట్టకేలకు తెరదించింది. 2024-25 విద్యాసంవత్సరానికి పదో తరగతి మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్‌ను సైతం ముద్రించాలని నిర్ణయించింది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా తాజాగా ఉత్తర్వులు విడుదలచేశారు. పదో తరగతిలో ఈ విద్యాసంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానాన్ని తీసేశారు. గ్రేడ్లస్థానంలో మార్కుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇంటర్నల్స్‌ను రద్దుచేయాలని తీసుకున్న నిర్ణయం ఆలస్యం కావడంతో ఈ ఒక్క ఏడాదికి ఇంటర్నల్స్ ఉంటాయని ప్రకటించారు. మెమోలపై మార్కులు ఎలా ముద్రించాలన్న అంశంపై ఏర్పాటు చేసిన కమిటీ పలు సిఫారసులు చేసింది. దీంతో ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. రెండు, మూడు రోజుల్లో ఫలితాలు విడుదల కానున్నాయి.

# జెడి ని కలిసిన కర్నాటి మనోహర్ నేత.

**మహేశ్వరం, ఏప్రిల్ 28 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
మాజీ సిబిఐ డైరెక్టర్ జెడి ఫౌండేషన్ అధ్యక్షుడు వివి లక్ష్మీనారాయణ ను తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వైస్ చైర్మన్, మహేశ్వరం ఫ్యూచర్ సిటీ గౌరవాధ్యక్షుడు కర్నాటి మనోహర్ నేత ఆదివారం మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కర్నాటి మనోహర్ నేత మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాల కోసం పరితపించే అట్టడుగు వర్గాల నాయకుడు వివి లక్ష్మీనారాయణ అని ఆయన సేవలను కొనియాడారు. నేను అభిమానించే నాయకులలో జెడి లక్ష్మీనారాయణ ఒక ముఖ్యుడని అన్నారు. ఆయన భావితరాలకు స్ఫూర్తిదాయకమని కర్నాటి పేర్కొన్నారు.